# The Second Book of Moses, called Exodus

## నిర్గమ కాండము 1వఅధ్యాయము

### ఇశ్రాయేలీయులకు హింసలు

ఐగుప్తులోనికి యాకోబుతో వచ్చిన ఇశ్రాయేలీయుల పేరులు ఏవనగా, 2.రూబేను షిమ్యోను లేవి యూదా 3 ఇశ్శాఖారు
జెబూలూను బెన్యామీను 3 దాను నఫ్తాలి గాదు ఆషేరు 4 వీరిలో ప్రతివాడును తన తన కుటుంబముతో వచ్చెను. 5 యాకోబు
గర్భమున పుట్టినవారందరు డెబ్బదిమంది. అప్పటికి యోసేపు ఐగుప్తులో ఉండెను. 6 యోసేపును అతని అన్నదమ్ములందరును ఆ
తరము వారందరును చనిపోయిరి. 7ఇశ్రాయేలీయులు బహు సంతానము గలవారై అభివృద్ధి పొంది విస్తరించి అత్యధికముగా ప్రబలిరి;
చారున్న ప్రదేశము వారితో నిండియుండెను.

**Exodus 1;*****They are oppressed, but multiply exceedingly.*** 1:1 Now these *are* the names of the children
of Israel, which came into Egypt; every man and his household came with *The children of Israel increase in Egypt after the
death of Joseph. (8-14) They are oppressed, but multiply exceedingly. (1-7) The men-children destroyed. (15-22)* Jacob. 1:2
Reuben, Simeon, Levi, and Judah, 1:3 Issachar, Zebulun, and Benjamin, 1:4 Dan, and Naphtali, Gad, and Asher. 1:5 And all the
souls that came out of the loins of Jacob were seventy souls: for Joseph was in Egypt *already.* 1:6 And Joseph died, and all his
brethren, and all that generation. 1:7 And the children of Israel were fruitful, and increased abundantly, and multiplied, and
waxed exceeding mighty; and the land was filled with them.

### ఇశ్రాయేలీయుల విస్తరణ

8 అప్పుడు యోసేపును ఎరుగని కొత్తరాజు ఐగుప్తును ఏల నారంభిచెను. 9అతడు తన జనులతో ఇట్లనెను ఇదిగో ఇశ్రాయేలు
సంతతియైన యీ జనము మనకంటే విస్తారముగాను బలిష్టముగాను ఉన్నది. 10 వారు విస&తరింపకుండునట్లు మనము వారియెడల
యుక్తిగా జరిగించుదము రండి; లేనియెడల యుద్ధము కలుగునప్పుడు కూడ మన శత్రువులతో చేరి మనకు విరోధముగా యుద్ధముచేసి
యీ దేశములో నుండి, వెళ్ళిపోదురేమో అనెను. 11 కాబట్టి వారిమీద పెట్టిన భారములలో వారిని శ్రమపెట్టుటకు వెట్టి పనులు
చేయించు అధికారులను వారిమీద నియమింపగా వారు ఫరోకొరకు ధాన్యాదులను నిలువచేయు పీతోము రామెసేసను పట్టణములను
కట్టిరి. 12 అయినను ఐగుప్తీయులు వారిని శ్రమపెట్టినకొలది వారు విస్తరించి ప్రబలిరి గనుక వారు ఇశ్రాయేలీయుల యెడల అసహ్య
పడిరి. 13 ఇశ్రాయేలీయులచేత ఐగుప్తీయులు కఠినముగా సేవ చేయించుకొనిరి; 14 వారు ఇశ్రాయేలీయులచేత చేయించుకొనిన
ప్రతి పనియు కఠినముగా ఉండెను. వారు జిగటమంటి పనిలోను, ఇటుకల పనిలోన, పొలములో చేయు ప్రతి పనిలోను కఠినసేవ
చేయించి వారి ప్రాణములను విసికించిరి.

***The children of Israel increase in Egypt after the death of Joseph.*** 1:8 Now there arose up a
new king over Egypt, which knew not Joseph. 1:9 And he said unto his people, Behold, the
people of the children of Israel *are* more and mightier than we: 1:10 Come on, let us deal wisely
with them; lest they multiply, and it come to pass, that, when there falleth out any war, they join
also unto our enemies, and fight against us, and *so* get them up out of the land. 1:11 Therefore
they did set over them taskmasters to afflict them with their burdens. And they built for Pharaoh
treasure cities, Pithom and Raamses. 1:12 But the more they afflicted them, the more they
multiplied and grew. And they were grieved because of the children of Israel. 1:13 And the
Egyptians made the children of Israel to serve with rigour: 1:14 And they made their lives bitter
with hard bondage, in morter, and in brick, and in all manner of service in the field: all their
service, wherein they made them serve, *was* with rigour.

### మగశిషువులను చంపుటకు ఆనతి

15 మరియు ఐగుప్తురాజు షిఫ్రా పూయా అను హెబ్రీయుల మంత్రసానులతో మాటలాడి, 16 – మీరు హెబ్రీ స్త్రీలకు మంత్రసాని
పని చేయుచు వారిని కాన్పుపీటల మీద చూచినప్పుడు మగవాడైన యెడల వాని చంపుడి, ఆడుదైనయెడల దాని బ్రదుకనియ్యుడని

వారితో చెప్పెను. 17 అయితే ఆ మంత్రసానులు దేవునికి భయపడి, ఐగుప్తురాజు తమ కాజ్ఞాపించినట్లు చేయక మగపిల్లలను బ్రదుక
నియ్యగా 18 ఐగుప్తురాజు ఆ మంత్రసానులను పిలిపించి – మీరెందుకు మగపిల్లలను బ్రదుకనిచ్చితిరి? ఈ పని యేల చేసితిరి
అని అడిగెను. 19 అందుకు ఆ మంత్రసానులు – హెబ్రీ స్త్రీలు ఐగుప్తు స్త్రీలవంటివారు కారు; వారు చురుకైనవారు. మంత్రసాని వారి
యొద్దకు వెళ్లక మునుపే వారు ప్రసవించి యుందురని ఫరోతో చెప్పిరి. 20 దేవుడు ఆ మంత్రసానులకు మేలు చేసెను. ఆ జనము
విస్తరించి మిక్కిలి ప్రబలెను. 21 ఆ మంత్రసానులు దేవునికి భయపడినందున ఆయనవారికి వంశాభివృద్ధి కలుగజేసెను. 22 అయితే
ఫరో – హెబ్రీయులలో పుట్టిన ప్రతి కుమారుని నదిలో పారవేయుడి, ప్రతి కుమార్తెను బ్రదుకనియ్యుడి అని తన జనులందరికి
ఆజ్ఞాపించెను.

***The men-children destroyed.*** 1:15 And the king of Egypt spake to the Hebrew midwives, of which the name of the one *was* Shiphrah, and the name of the other Puah: 1:16 And he said, When ye do the office of a midwife to the Hebrew women, and see *them* upon the stools; if it *be* a son, then ye shall kill him: but if it *be* a daughter, then she shall live. 1:17 But the midwives feared God, and did not as the king of Egypt commanded them, but saved the men children alive. 1:18 And the king of Egypt called for the midwives, and said unto them, Why have ye done this thing, and have saved the men children alive? 1:19 And the midwives said unto Pharaoh, Because the Hebrew women *are* not as the Egyptian women; for they *are* lively, and are delivered ere the midwives come in unto them. 1:20 Therefore God dealt well with the midwives: and the people multiplied, and waxed very mighty. 1:21 And it came to pass, because the midwives feared God, that he made them houses. 1:22 And Pharaoh charged all his people, saying, Every son that is born ye shall cast into the river, and every daughter ye shall save alive.